# తీరిన సమస్య

అలారం గణ గణ మంటూ నిద్రలేపింది మూర్తిని. అప్పుడే ఆరుగంట లైంది. ఒళ్ళు విరుచుకుంటూ కుడిచేతిని జాపి గడియారం నొక్కాడు. ప్రక్కన సుశీల బొంతల్లో ముడుచుకుపోయి పడుకుంది. తాంబూలచర్వణంతో ఎర్రబడిన పెదిమలు కొద్దిగా విడిపోయి చిరునవ్వు చిందిస్తున్నట్లుంది. నిద్రలో ఇంకొంచెం అందంగా ఉన్నట్లు కనిపించింది సుశీల. అంత చక్కని చుక్కని ఆ కోడికూతవేళ చలిలో లేపి పని చేయించాలంటే మూర్తికి చాలా కష్టమేసింది. అదే మొదటిసారి సుశీల మూర్తిలకు పెళ్ళైన కొత్త కాపురానికి. హోటలు మెతుకులు తినలేక నానా అగచాట్లు పడి ఎలాగైతేనేం ఒకగదీ, వంటిల్లు కలిసి ఉన్న భాగాన్ని అద్దెకుతీసుకున్నాడు. అన్నీ అమర్చుకొని రెక్కలు కట్టుకొని వాలాడు అత్తగారింట్లో "హోటలు మెతుకులు తినలేక అవస్థపడుతున్నాను. భార్యను పంపించండి" అంటే ఎవరుమాత్రం ఏమనగలరు. "అలాగే నాయనా నీ ఇష్టం వచ్చినప్పుడు తీసుకెళ్ళు" అన్నారు. వారం తిరిగేసరికి సుశీలా సమేతంగా పట్నం చేరుకున్నాడు.

"సుశీ! సుశీ! మెల్లగా పిలిచాడు మూర్తి.

"ఊఁ" అంటూ అటు తిరిగి పడుకుంది.

"సుశీ! లేచి కాస్త కాఫీ పెట్టు" ఈసారి కాస్త బిగ్గరగా అన్నాడు. సుశీల ముసుగులోంచి తలబయటికి పెట్టి నిద్రమత్తులోనే "అబ్బ! ఇప్పుడే లేవమంటారేంటండీ! హోటలుకెళ్ళి మీరు కాస్త తాగి, ఆ చేత్తోనే నాక్కూడా కాస్త పోయించుకురండి" అంది. "సరే! ఏం చేస్తాం" అని అనుకుంటూ సుశీల పెళ్ళప్పుడు కొన్న ఫ్లాస్కులో కాఫీ పోయించుకొని రెండు ఇడ్లీలు కూడా తెచ్చి మంచం పక్కన టేబుల్ మీద పెట్టి గబగబా స్నానం ముగించుకుని ఆఫీసుకు బయలుదేరేందుకు సిద్ధమయ్యాడు. సుశీల ఇంకా నిద్రపోతూనే ఉంది.

"సుశీ!"

"ఊఁ"

"వెళుతున్నా. అన్నం పనివాడికిచ్చి పన్నెండింటికల్లా పంపించు"

కెవ్వున కేక పెట్టింది సుశీల. హడలిపోయాడు మూర్తి.

"ఏమిటేమిటి!"

"అయ్యో! అన్నం ఏమిటండీ. నాకు వంట చెయ్యటం రాదే!" ముసుగులోంచి తల బయటికి వచ్చింది రాగం తీస్తూ. గతుక్కుమన్నాడు మూర్తి.

"మరి మొన్న" అందామనుకున్నాడు గాని ఎందుకైనా మంచిదని ఓపికతో అనకుండా ఊరుకున్నాడు.

"అయితే నీకు అసలు అన్నం వండడమే రాదా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"రాదండీ. మా అమ్మ వండిపెడితే తినటమే గాని, నే నెక్కడ వండానండీ?"

"శ్రీమద్రమారమణ గోవిందో హరి" అనుకున్నాడు మనసులో. ఒక్క పక్కన గడియారం తొందర పెడుతోంది వెళ్ళమని.

హోటలునుంచి తెప్పించుకు తినమని డబ్బులిచ్చి గబగబా రోడ్డుమీదకు నడిచాడు.

## ఎన్. వెంకటేశ్వరరావు

ఆరోజంతా ఆఫీసులో ఒకమాదిరిగా ఉన్నాడు. మూర్తి వాలకం చూచి రమణారావు అన్నాడు "ఏరా ప్రబుద్ధ! అలా ఉన్నావు. మా చెల్లెలితో మొదటిరాత్రే దెబ్బలాట వేశావా?"

మూర్తికి ఆప్తమిత్రుల్లో ఒకడు రమణారావు. అతని దగ్గర చెప్పక తప్పిందికాదు.

"రమణా! ఎలాగైనా ఒక ఉపాయం చూసిపెట్టాలిరా నువ్వు" అని గోడు చెప్పుకుని అడిగాడు.

"ఉపాయం ఉందిరా. ఒక వంటల పుస్తకం కొనిఇవ్వు. సాయంత్రం ఇంటికెళ్ళి నువ్వుకూడా దగ్గరుండి చెయ్. వంట చెయ్యటం ఆడవాళ్ళకు ఎంతసేపు చెప్పాలిరా. పిల్లికి పాలు తాగటం నేర్పాలా? మూణ్ణాళ్ళకల్లా నువ్వు నన్ను భోజనానికి పిలుస్తావ్!" అంటూ కొంత ధైర్యం చెప్పాడు రమణారావు.

జారిన గుండెను ఎగద్రోసినంత పనైంది మూర్తికి. మూడురూపాయలు పెట్టి కొన్న వంటల పుస్తకంతో ఇంట్లో అడుగు పెట్టాడు మూర్తి.

సుశీల అద్దంముందు కూర్చుని జాకెట్ మీద పమిట చెంగు సర్దుకుంటూ కూనిరాగాలు తీస్తూంది. మూర్తిని చూసి చెంగున లేచి జడని ముందరికి విసిరి చిరునవ్వుతో ఎదురువచ్చింది. అంతే మూర్తి అంతా మర్చిపోయాడు.

చేతులో పుస్తకం లాక్కుంది. పేజీలు తిప్పుతూ నవ్వటం మొదలెట్టింది. నవ్వుతూ నవ్వుతూ పుస్తకం తిప్పుకోలేక పడుకుని మీద చేతులేసుకొని అలా కుర్చీలో కూలబడింది.

"ఎందుకంత నవ్వు సుశీ" కాస్త చిరాకుగానే అన్నాడు మూర్తి.

"ఇందులో అన్నీ ఉన్నాయిగాని అసలు సంగతి లేదే!" అంది సుశీల.

"ఇప్పుడు మార్కెట్లోవున్న పుస్తకాలలో ఇదే బెస్టు. అయినా అందులో లేని అసలు సంగతేమిటి?"

"అదేనండీ... అన్నం వండటం ఎలాగో ఇందులో లేదు."

"ఇంకా నయం! కుంపటి ఎట్లా అంటించాలో రాయలేదనలే. బియ్యంలో నీళ్ళు పోసి కుంపటిమీద పెడితే అన్నం అవుతుంది. ఇదికూడా తెలియదా నీకు. మరీ విచిత్రంగా ఉందే" మూర్తికి విసుగొస్తోంది.

సుశీలముఖం చిన్నబుచ్చుకుంది. కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నై.

"అదికాదు సుశీ మరి అన్నం వండటం కూడా నేర్చుకోకుండా ఎలాగ ఉన్నావు మీ ఊళ్ళో?"

"ఎప్పుడూ చదువూ చదువూ అని పొయ్యి దగ్గరకు రానిచ్చేదికాదు మరి మా అమ్మ. ఈ సెలవుల్లో నేర్చుకుందామంటే మీరు తీసుకొచ్చేశారు" గొంతు బొంగురుపోయింది.

అప్పటికి జ్ఞాపకం వచ్చింది మూర్తికి సుశీల ఆ యేడు స్కూలు ఫైనల్ పరీక్ష రాసిందని.

ఇద్దరూ రాజీపడ్డారు. మూర్తి పుస్తకసమేతంగా వంటింట్లో కెళ్ళాడు.

అన్నం జావలాగ పళ్ళెంలో పోసుకుని నల్లగా మాడిన బంగాళాదుంపల వేపుడుతో ఏదో అన్నామనిపించారు. ఆరాత్రికి మూర్తి బజారు వెళ్ళి పాలు గరిటెపట్టి తెచ్చాడు.

మర్నాడు మళ్ళీ యథాప్రకారం హోటలు నుంచే తెప్పించుకొని తినటానికి తీర్మానించారు.

"రమణా! లాభం లేదు! ఏదో చిట్కా వైద్యం చెయ్యకపోతే బతకలేను." అంటూ రమణారావు దగ్గర వాపోయాడు.

చాలాసేపు సీరియస్ గా ఆలోచించాడు రావు.

"నే చెప్పినట్టు వింటావా?"

"తప్పకుండా. సుశీలకు అన్నం వండటం వస్తే చాలు."

"సరే పో. సాయంత్రానికి ఒక వంట మనిషిని పంపిస్తాను. పది రోజులు పక్కనుంచి చూస్తే అదే వస్తుంది."

ఈ ఐడియా నచ్చింది మూర్తికి. డబ్బు పోయినా ఖచ్చితంగా వంట చేసెయ్యే ఉపాయం. కాని మూర్తి సరిగా అక్కడే బోల్తా పడ్డాడు. సుశీలకు వంటమనిషి వచ్చాక వంటింటి కెళ్ళటానికి తీరుబడే కావటం లేదు. డిజైన్లు కుట్టడం, చదవటం తప్పిస్తే సుశీలకు

# తీరిన సమస్య ★

వంటింట్లో అడుగుపెట్టడం అనాగరికంగా వుండేది.

వెల కొచ్చేసింది. వంటమనిషికి జీతం ఇచ్చేటప్పుడు చేతులు కాల్చుకున్నంత పనైంది మూర్తికి. అసలే చాలీచాలని జీతాలు. అందులో వంటమనిషి ఒకటి.

"లాభం లేదు బ్రదర్." అంటూ మళ్ళీ రమణ దగ్గర మొర పెట్టుకున్నాడు.







వాడి పరీక్షించి దీర్ఘంగా రోగ లక్షణాల్ని గురించి ఆలోచించే డాక్టరులాగ కారెడు ముఖం చేసుకొని ఆలోచించాడు రావు.

"ఒరేయ్. మీ ఆవిడ రోగానికి పెన్సిలిన్ ఇంజెక్షన్ ఇవ్వాలిరా." అన్నాడు.

"మా ఆవిడకు రోగం కాదురా. ఇంజక్షనేమిటి?"

"నే మాటాడేది వంటను గురించిరా." చెవిటి వాడికి చెప్పినట్టుగా గట్టిగా అరిచాడు మూర్తి తిరిగి.

అబ్బ! తెలుసురా పెనిసిలిన్ ఇంజెక్షనంటే పెనిసిలిన్ కాదురా. అలాంటి తీవ్రమైన సర్వ సమస్యా పరిష్కార నివారణోపాయం ఒకటుంది. దాన్ని వాడామంటే ఎటువంటి అసుదేశా ఇట్టే లొంగిపోతుంది. మరి వాడతావా?"

"అంతకన్నా నాకు కావాలి" అంటూ ఉపదేశం పొందాడు మూర్తి.

ఆ రాత్రే అమలుజరపు నిశ్చయించాడు. తమలపాకు లందిసు సుశీల అంది.

"ఈ కొత్తగ లేబుమీన కుట్టిన ఈ చిలక డిజైను బాగుందా?"

"బ్రేవ్" అన్నాడు మూర్తి. "అబ్బ ఆ బంగారు దుంపలతూర ఎంత బావుందను కున్నా" అంతలో సుశీల మాటాడిన ట్టు జ్ఞాపక మొచ్చి "ఏమిటి నువ్వన్నావ్" అనడిగాడు మూర్తి. సుశీల మొఖంలో ఉత్సాహం తగ్గింది.

"ఆ ఏంలేదు, ఈ చిలక డిజైను బావుందా అన్నాను" అంది.

"ఓ భేషుగా వుంది. మరి రేపు మధ్యాహ్నం ఉల్లిపాయ వేసి గోంగూరపులుసు కూర పెటమను. అవిక నిజంగా ఎంత బాగా వండుతుంది" అంటూ మంచం మీదికి ఒరిగాడు.

పదిరోజులకల్లా చెంపబోసున దోపవడిందటానికి వచ్చింది సుశీల అటూ ఇటూ చూసి "వంటమనిషేమైంది" అని అడిగాడు.

"ఇంక లెక్కల్లో వంటమనిషి నే నే పంపించేశా."

మూర్తికి అసలు సంగతి అర్థమయింది. 'హమ్మయ్య! బ్రతికాంరా భగవంతుడా" మనస్సులోనే అనుకున్నాడు మూర్తి ఎంతకైనా మంచిదని.

మర్నాడు ఎక్కడలేని ఉత్సాహంతో ఆఫీసు చేరుకున్నాడు.

'ఏంరోయ్ మూర్తి! సంతోషంతో ఉన్నావు నేనిచ్చిన పెన్సిలిన్ ఇంజక్షనుతో మీ ఆవిడరోగం నయమైనట్లుందే" విప్పారిన ముఖంతో ఉన్న మూర్తిని అడిగాడు రమణ.

"ఒరేయ్ రమణా! ఇవాళ సాయంత్రం నువ్వూ మీ ఆవిడా కలిసి మాయింటికి భోజనానికి రండి." అంటూ అహ్వానించాడు మూర్తిని. నూతన దంపతుల ఆహ్వానాన్ని అంగీకరించక తప్పలేదు రమణారావుకి. ★